జనగామ
బుధవారం 12 మార్చి 2025
WEDNESDAY, MARCH 12, 2025

మాజీ మంత్రి హరీశ్‌రావుతో బీఆర్ఎస్ మహిళా నాయకులు

హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

జనగామ రూరల్, మార్చి 11 : వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సోమవారం జనగామలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా నాయకులు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. వచ్చే నెలలో వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు మండలం నుంచి వేలాది మందిని తరలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ, పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, మాజీ కౌన్సిలర్లు అనిత, స్వరూప, సుధ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు అందిస్తున్న వైద్యులు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

నర్మెట, మార్చి 11: జాతీయ ఆరోగ్య మిషన్ ఆర్‌బీఎస్‌కేలో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు అప్పుడప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే వైద్యుల సలహాలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నకృష్ణ, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి చేతన్, హెచ్ఎం వేణు పాల్గొన్నారు.

ఎండిన పంటలను పరిశీలించిన డీఏవో

బచ్చన్నపేట, మార్చి 11 : మండలంలోని చిన్నరామన్‌చర్ల (మొండికుంట) పరిధిలో ఎండిన పంటలను జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి రామారావునాయక్ మంగళవారం పరిశీలించారు. రైతులు మల్గ బీరయ్య, లక్ష్మి, బాలరాజు పంట పొలాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయడం లేదన్నన్నారు. రైతులు ఆధైర్య పడొద్దని, ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. ఈ ఆయన వెంట ఏవో సీహెచ్, విద్యాకర్‌రెడ్డి ఉన్నారు.

ఎండిన పంటలను పరిశీలిస్తున్న రామారావునాయక్

మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

దేవరుప్పుల, మార్చి 11: మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తోటకూరి దశరథ తల్లి బుచ్చమ్మ మృతి చెందగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. వీరిలో జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేకల సంపత్, మండల అధికారి ప్రతినిధి సుడిగెల హనుమంతు, ఇంటి మల్లారెడ్డి, కుతాటి నర్సింహులు, తోటకూరి కిష్ట య్య, శీల తిరుమలేశ్, తాటిపల్లి మహేశ్, కంచర్ల సంపత్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్న, లకావత్ లాలూ, కత్తుల సుధాకర్, అనిల్ ఉన్నారు.

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జఫర్‌గడ్, మార్చి 11 : మండలంలోని తిమ్మంపేట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడని ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. లక్ష్మీనాయక్ తండాకు చెందిన భూక్యా చిట్టిబాబు(28) బ్యాంక్ పనుల నిమిత్తం సోమవారం స్టేషన్ ఘన్‌పూర్‌కు వెళ్లాడు. పనులు ముగించుకుని ఇంటికి బైక్‌పై వస్తుండగా తిమ్మంపేట శివా రులో అదుపు తప్పి రోడ్డు కింద పడడంతో చిట్టిబాబు తలకు తీవ్ర గాయాల య్యా యి. చికిత్స నిమిత్తం ఆసు పత్రికి తరలించగా మార్గమ ద్యంలో చిట్టిబాబు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★OT-TECHNICIANS (Exp.), PHARMACY (Exp.), LAB-TECHNICIANS (Exp.), DHOBI Worker & Computer Operators. Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm.
NTW-488

CHANGE OF NAME

★I, THOUTAM BHAGYA LAXMI, W/o. THOUTAM RAMBABU, R/o. 2-10-206, Kummari Wada, Near Pingili College, Waddepally, Hanumakonda-Dist T.S., have Changed my name from BHAGYALAKSHMI TATIPAMULA to BHAGYA LAXMI THOUTAM for all purposes.
NTW-6568

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నర్మెట, మార్చి 11: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సైనైనాల నాగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లికి చెందిన మినలాపురం యాదగిరి(45) ఈ నెల 2వ తేదీన అక్కరాజుపల్లి నుంచి నర్మెటకు వస్తున్నాడు. నర్మెటలో బండ ఉప్పలయ్య ఇంటి ముందు రోడ్డుపై బృంగి సురేందర్ అనే వ్యక్తి కారును రాంగ్ రూట్లో పార్కింగ్ చేశాడు. దీనిని గమనించని యాదగిరి బైక్‌తో ఢీకొట్టగా తలకు తీవ్రగాయాలవడంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చేర్చారు. చికిత్స పొందుతూ యాదగిరి మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పశుగ్రాసంగా మారిన పొలాలు

- సాగునీరందక వందలాది ఎకరాల్లో పంట నష్టం
- సర్కారు నిర్లక్ష్యంపై రైతుల ఆవేదన

జఫర్‌గడ్, మార్చి 11 : దేవాదుల రిజర్వాయర్ల నుంచి సాగునీటిని సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట ఎండిపోయింది. నెల రోజులుగా రైతులు సాగునీటి సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నా కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పంటలు చేతికందకుండాపోయాయి. వరి పొలాలు ఎండిపోవడంతో చేసేదేమి లేక రైతులు పశువులు, గొర్రెలను మేపుతున్నారు. దేవాదుల రిజర్వాయర్ నుంచి సకాలంలో కాల్వలకు నీరు విడుదల చేయకపోవడం, మరోవైపు భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు బావుల నుంచి నీరు రావడం లేదు. గత సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని పండుగలా మార్చారని రైతులు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమాన్ని విస్మరించడంతో పంటలు ఎండుతున్నాయని ఉప్పుగల్లు, తిడుగు, సాగరం, కూనూరు, తి మ్మంపేట, తీగారం, తమ్మడపల్లి(జి), హిమ్మత్‌నగర్, జఫర్‌గడ్ గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఎండుతున్న పంటలను చేసేది ఏమి లేక పశువులకు, గొర్రెలు, మేకలను మేపుతున్నామన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమండ్ చేస్తున్నారు.

జఫర్‌గడ్ శివారులో ఎండిన వరి పొలంలో గొర్రెలను మేపుతున్న రైతులు

పంటలకు నష్ట పరిహారాన్ని అందించాలి

మండలంలోని ఆయా గ్రామాలతో పాటు ఉప్పుగల్లులో సాగునీరు లేక పంటలు ఎండిపోయాయి. గత సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం బాగుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సరైన నీటియాజమాన్యం చేయడం లేదు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలి. లేకుంటే ఆందోళన చేస్తాం

–పులి ధనుంజయ్, రైతు, ఉప్పుగల్లు

సాగునీరు విడుదలలో జాప్యంతోనే పంట నష్టం

దేవాదుల రిజర్వాయర్ నుంచి సకాలంలో సాగునీరు విడుదల చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు అలసత్వంతో వ్యవహరించారు. నెల రోజుల క్రితమే నీటిని విడుదల చేస్తే పంటలు ఎండేవి కావు. ఓ వైపు సాగునీరు లేక, మరోవైపు బోరు బావుల నుంచి నీరు రాక రైతులు ఇబ్బందులుపడుతున్నారు. తక్షణమే సాగునీరు విడుదల చేసి ఆదుకోవాలి.

– కడారి శంకర్, రైతు, తిడుగు

నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం, కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ చౌరస్తా, మార్చి 11 : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్‌ల వారీగా పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరారు. సభాస్థలి వద్ద మహిళా సిబ్బందిని ఎక్కువ మొత్తంలో నియమించాలన్నారు. తాగునీరు, టాయిలెట్స్ వంటి వసతులు కల్పించాలని పేర్కొన్నారు. శంకుస్థాపనలు చేసే చోట షామియానాతో ఇతర వసతులు కల్పించాలన్నారు. రూట్ మ్యాప్స్ ఆధారంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సీఎం పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, డీఆర్డీవో వసంత, డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు, డీపీవో స్వరూప, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణు మాధవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ పరిశీలన

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11 : ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై స్థానిక ఆర్డీవో డీఎస్ వెంకన్నతో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మంగళవారం పరిశీలించారు. బహిరంగ సభలో సీఎం పాల్గొననున్నందున సభా స్థలి, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సతీశ్, శ్రీకాంత్, బూర్ల శంకర్, బూర్ల రాజు ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న రోహిత్‌సింగ్

రెడ్డి కార్పొరేషన్‌కు నిధుల మంజూరుకు కృషి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి

రెడ్డి సంక్షేమ సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

దేవరుప్పుల, మార్చి 11: రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్‌కు చైర్మన్ నియామకంతో పాటు, సర్కారు నిధులు విడుదల కృషి చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కలిమెకొలను శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొబ్బిలి దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవన ప్రాంగణంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ హెచ్ఎం, కీర్తిశేషులు మర్రి రాఘవరెడ్డి విగ్రహాన్ని, భవన మొదటి అంతస్తును వారు ప్రారంభించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడు ఈదునూరి రాంచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ద్వారా పేదలకు విద్య, విదేశీ విద్య, ఉపాధి కల్పనలో యువతకు అవకాశం కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కార్పొరేషన్‌కు చైర్మన్ నియామకం కోసం ఒత్తిడి చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలక భూమిక పోషించే రెడ్డి కులస్తులు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడుతారని అన్నారు. నైజాం కాలం నుంచే రెడ్ల సంక్షేమానికి అనేక సంస్థలు వెలిశాయని అవి నేటికి విద్యతో పాటు అనేక రంగాల్లో పేదవర్గాలకు, యువతను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం చైర్మన్ మర్రి పట్టాభిరాంరెడ్డి, సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు ఈదునూరి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ ఈదునూరి నర్సింహారెడ్డి, భవన నిర్మాణ దాతలు ఈదునూరి సురేందర్‌రెడ్డి, ఈదునూరి యాదవ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రతినిధులు కడారి నర్సింహారెడ్డి, నడిదె యాదవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాణి, బూత్కూరు రాంమోహన్‌రెడ్డి, గోలి తిరుపతి రెడ్డి, గోలి రవీందర్‌రెడ్డి, బుత్కూరి అశోక్‌రెడ్డి, నడిదె వెంకట్‌రెడ్డి, నడిదె చంద్రారెడ్డి, మర్రి పురుషోత్తంరెడ్డి, గోలి భాస్కర్‌రెడ్డి, పెద్ద ఉప్పల్‌రెడ్డి, చిన్న ఉప్పల్‌రెడ్డి, మర్రి రామకృష్ణారెడ్డి, ఈదునూరి సోమిరెడ్డి, కొండ్రెడ్డి కృష్ణారెడ్డి, కడారి సుధాకర్‌రెడ్డి, ఈదునూరి సుధాకర్ రెడ్డి, మర్రి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్గీకరణ లేకుండా ఉద్యోగ ఫలితాల వెల్లడి సరికాదు

జనగామలో దీక్షలకు సంఘీభావం ప్రకటిస్తున్న డాక్టర్ వంశీ

జనగామ చౌరస్తా, మార్చి 11 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1, 2, 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఉద్యోగాల ఫలితాలను ప్రభుత్వం వెల్లడించడం సరికాదని ప్రముఖ వైద్యుడు డాక్టర్ వంశీ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో ఆయన మాట్లాడారు. వంశీ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుంటే మాదిగ, ఉప కులాలకు చెందిన వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఉపేందర్, మహేశ్, రాజు, రవి, శ్యాంసన్, కుమార్, నాగేశ్, సోమరాజు, శ్రావణ్, నర్సింగ రావు, మారయ్య, ఉమేశ్, రాము, కరుణాకర్, కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ ఫలితాలు వెల్లడించడం సరికాదని, సీఎం రేవంత్ రెడ్డి మాదిగలను మరోసారి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. డివిజన్ కేంద్రంలో గాదె శ్రీధర్ నేతృత్వంలో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి లేరని విమర్శించారు. మాలల ఒత్తిడికి తలొగ్గి ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్, బీఆర్ఎస్ నాయకులు చింత శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్, ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చాడ ఏలియ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, ఎమ్ఎస్పీ మండల ఉపాధ్యక్షులు మేడ యాకస్వామి పాల్గొన్నారు

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

జనగామ చౌరస్తా, మార్చి 11 : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని జిల్లా సైన్స్ అధికారి ఉపేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు సెయింట్ పాల్స్ హైస్కూల్లో 'కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెలెన్స్ ఇండియా సైన్స్ ఇన్‌స్పైర్' నిర్వహించారు. శాటిలైట్స్, రాకెట్స్, మిసైల్స్ వంటి నమూనాలను పాఠశాలలో ప్రదర్శనకు పెట్టడంతో విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ముఖ్య అతిథిగా సైన్స్ అధికారి ఉపేందర్, విశిష్ట అతిథిగా ఏకశిల ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ మర్రెడ్డి హాజరయ్యారు. సైన్స్ అధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రకృతిలో జరిగే మార్పులను పరిశీలించాలన్నారు. శాస్త్రవేత్తలు చేసే ప్రయోగాలు, ఆవిష్కరణలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ మరియ జోసెఫ్ పాల్గొన్నారు.

మొల్లమాంబ జయంతిని నిర్వహించాలి

జనగామ చౌరస్తా, మార్చి 11 : సరళమైన తెలుగు భాషలో రామాయణం రచించిన కుమ్మరుల ఆడపడచు, కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను ఈ నెల 13న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కుమ్మర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు తల యాదగిరి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

జనగామ జిల్లాకు సర్వాయిపాపన్నగౌడ్ పేరు పెట్టాలి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11 : జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే దీక్షను విజయవంతం చేయాలని సర్వాయి పాపన్న విగ్రహ దాత, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి కోరారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సానాది రాజు, ప్రొఫెసర్ ఉబ్బని భిక్షపతి, బహుజనుల రాష్ట్ర అధ్యక్షులు అక్కనపెల్లి వెంకటయ్య, తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, కార్యదర్శి ఐలోని సుధాకర్ పాల్గొన్నారు.

తల్లి ఒడికి చేరిన 10 నెలల పసికందు

ముగ్గురు సభ్యుల ముఠా అరెస్ట్
వివరాలు వెల్లడించిన జనగామ ఏఎస్పీ చేతన్ నితిన్

పాపను తల్లిదండ్రులకు అందిస్తున్న ఏఎస్పీ పండరిచేతన్ నితిన్

జనగామ చౌరస్తా, మార్చి 11 : పక్షం రోజుల క్రితం జనగామలో కిడ్నాప్‌కు గురైన పది నెలల పసికందు శివాని మంగళవారం సురక్షితంగా తల్లి ఒడికి చేరింది. పాపను కిడ్నాప్ చేసిన ముగ్గురు ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్ అర్బన్ పీఎస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అల్లిపురం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ పంతంగి సురేశ్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలం కోసూరుకు చెందిన పెండ్ర తిరుపతమ్మ అలియాస్ ప్రేమలతను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. విజయవాడలో పని చేసేందుకు వెళ్లిన వీరికి పసి పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయించే ముఠా సభ్యురాలైన ఎన్టీఆర్ జిల్లా గొల్లపుడికి చెందిన నిందితురాలు గరిక ముక్కు విజయలక్ష్మితో పరిచయం ఏర్పడింది. పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తే డబ్బులు బాగా సంపాదించొచ్చనే దుర్బుద్ధి కలిగింది. దీంతో బతుకుదెరువు నిమిత్తం ఈ దంపతులిద్దరు గత డిసెంబర్ నెలలో వరంగల్ లేబర్ అడ్డా దగ్గర జనగామకు చెందిన అజయ్ అనే వ్యక్తిని పని ఇప్పించాలని కోరారు. వీరిని నమ్మిన అతడు జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్డు మార్గంలో కొత్తగా నిర్మిస్తున్న పీఎల్‌జీ ఎన్‌కన్వెన్షన్‌లో మేస్త్రీ పని ఇప్పించాడు. దంపతులిద్దరు అక్కడే గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వీరికి పిల్లలు లేరు. ఈ క్రమంలో వీరి గుడిసె పక్కన మరో గుడిసెలో చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన రాంజుల్ రజాక్ అనే వ్యక్తి తన భార్యా, ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఇందులో పది నెలల పసికందు పేరు శివాని. వీరి మధ్య పరిచయం ఏర్పడడంతో గత నెల 25వ తేదిన సాయంత్ర 5 గంటలకు నిందితులైన సురేశ్, ప్రేమలత దంపతులు పాప శివానిని వారి వెంట బైక్‌పై కూర్చోబెట్టుకొని బజార్‌కు వెళుతున్నామని నమ్మించి కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. రాత్రి 11 గంటల వరకు వారు పాప శివానితో ఇంటికి తిరిగి రాకపోగా, సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారు. దీంతో అనుమానం వచ్చిన శివాని తండ్రి రాంజుల్ రజాక్ జనగామ అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నమ్మదగిన సమాచారంతో మంగళవారం పెంబర్తి సమీపంలో నిందితులను పట్టుకొని అరెస్ట్ చేశారు. పాపను సురక్షితంగా ఏఎస్పీ చేతన్ నితిన్ తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు, సిబ్బంది కరుణాకర్, మహేందర్, అరవింద్, ఏఎవో సల్మాన్ పాల్గొన్నారు.

ఏఈవోకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న కల్పన

రఘునాథపల్లి, మార్చి 11: మండలంలోని ఖిలాషాపురంలో ఏఈవోగా విధులు నిర్వర్తిస్తున్న భూక్యా కల్పన ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ఉత్తమ అవార్డుకు ఎంపికవడం అనందంగా ఉందన్నారు. రైతుల సహకారంతో ఈ అవార్డు వచ్చిందని, దీంతో తనపై మరింత బాధ్యత పెరింగిందన్నారు. పంటల సాగులో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు.

ఎల్ ఆర్ఎస్ రాయితీని వినియోగించుకోవాలి

బచ్చన్నపేట, మార్చి 11 : మండల కేంద్రంలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్లాట్ల యజమానులకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోగా చార్జీలు చెల్లిస్తే 25 శాతం రాయితీ వర్తిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూపారాణి, జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్, ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి నర్సింహచారీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి విరాళం అందజేత

లింగాలఘనపురం, మార్చి 11 : మండలంలోని చీటూరు అంగన్‌వాడీ కేంద్రానికి కిటికీలు అమర్చేందుకు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.10 వేలు విరాళం అందించారు. మంగళవారం చీటూరులోని అంగన్‌వాడీ కేంద్రానికి ఆయన వెళ్ల